## ఈఎస్ఐ, ఇపిఎఫ్ కార్మికుల ఖాతాల్లో చెల్లించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, వారి డిపాజిట్‌లను నిలుపుదల చేయాలి - ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె.రాజారెడ్డి

అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో

ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కార్మికుల విభాగంలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్లతో సోమవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం దగ్గర సుమారు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో జేసికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జె.రాజారెడ్డి హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ.. మెడికల్ శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల ఇపిఎఫ్, ఇఎస్ఐలు చెల్లించకుండా కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, వారి డిపాజిట్‌లను నిలుపుదల చేయాలి. నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఏ విధంగా పనిచేస్తారని కాంట్రాక్టర్లను వైద్య అధికారులను ప్రశ్నించారు. కార్మికులను ఒకవైపు మోసం చేస్తూ, వారి శ్రమను దోపిడి చేస్తూ వారికి జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. తక్షణమే ఈపిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి. కనీస వేతనం 26,000 ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులందరిని పర్మినెంట్ చేస్తానని ఆరోజు హామీ ఇచ్చారు. ఈ రోజు ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్షులు జి.చిరంజీవి, వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నల్లమ్మ, నాయకులు ప్రశాంత్, భార్గవి, శోభారాణి, హమీద, మంజుల, ధనలక్ష్మి, వన్నూరు హెచ్ స్వరూప, నారప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు దృశ్యం



జెసికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలుస్వామి ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.



శ్రీచక్రభీమలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, జనవరి 20 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖంశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డోన్‌లో నివాసం వుంటున్న హెడ్‌కానిస్టేబుల్ జాఫర్‌సాహెబ్ 22వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన భార్య ఖాజాబీ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు చాంద్‌బాష, సత్తార్‌వలి, జకియా, సబిహ, షహనాజ్, షహజాది, నాగాంజనేయరెడ్డి, సన్నిహితులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి

### - తాడిమర్రిలో జరిగిన ఇస్తెమా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్

అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడుస్తూ సంతోషంగా జీవించాలన్నదే అల్లా ఇచ్చిన సందేశమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మ ండల కేంద్రంలో జరిగిన ముస్లింల ఇస్తెమా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు మత పెద్దలు ఇందులో ప్రార్థనలు చేయడంతోపాటు అల్లాబోధనలు వివరించారు. ధర్మవరం, కదిరి, పుట్టపర్తి ప్రాంతాల నుంచి వేలాది మంది ముస్లింలు తరలివచ్చారు. పరిటాల శ్రీరామ్‌కు ఇస్తెమా నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడ మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీరామ్‌ను పలుకరించేందుకు పెద్దఎత్తున ముస్లిం యువత పోటీ పడింది. ప్రతి ఒక్కర్నీ శ్రీరామ్ పలుకరిస్తూ ముందుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గంలో ముస్లింలకు సంబంధించిన ఇంత పెద్ద కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ మత పెద్దలు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ వినడమే కాకుండా పాటించాలన్నారు. మనిషి స్వార్థం, ఈర్ష, ద్వేశాలతో ఉండకూడదని, ప్రతి ఒక్కరితో మంచిగా మెలుగుతూ, పలువురికి సాయం చేయాలని, మత పెద్దలు కూడా ఇదే సందేశాన్నిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ఇక్కడ పాల్గొన్న ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు.



ఇస్తెమా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్ కార్యక్రమాల దృశ్యం

## రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్ గా నియామకం

అనంతపురం, జనవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఈసీ మెంబర్ గా అనంతపురం కు చెందిన సాకే శివశంకర్ నియమితులయ్యారు. విశాఖపట్నంలో ఆదివారం రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడిగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ రాజు, కోశాధికారిగా డా. రుద్రా రెడ్డి ఎంపికయ్యారు. ఈ. సి. మెంబర్ గా మన అనంతపురం జిల్లా హ్యాండ్ బాల్ సంగ కార్యదర్శికీ ఈ అవకాశం దక్కింది.జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులందరూ సాకే శివ శంకర్ గారికి శుభకాంక్షలు తెలియజేశారు.

## నరేంద్ర సింగ్ బేడీ మరణం పట్ల ప్రగాఢ సంతాపం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

అనంతపురం, జనవరి 20, (ప్రభాత వార్త బ్యూరో)

శ్రీ సత్య సాయి జిల్లాలో సామాజికవేత్త నరేంద్ర సింగ్ బేడి మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. పెనుగొండ కేంద్రంగా నరేంద్ర సింగ్ బేడీ యంగ్ ఇండియా ప్రాజెక్ట్ అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో విశేష కృషి చేశారు. వికలాంగులకు, మహిళలకు చేతివృత్తుల్లో శిక్షణ ఇప్పించి పరికరాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. నరేంద్ర సింగ్ బేడి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాం.

## ఎస్‌సి రిజర్వేషన్ 341 ఆర్టికల్ ప్రకారం జరగాలి - మాలమహానాడు నాయకులు

యాడికి, జనవరి 20 ప్రభాతవార్త

ఎస్‌సి రిజర్వేషన్ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన 341 ఆర్టికల్ సవరణ ప్రకారం జరగాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా ప్రకారం వర్గీకరణ జరగాలని, పెరిగిన జనాభా ప్రకారం ఎస్‌సి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం యాడికి మాలమహానాడు నాయకులు అనంతపురంలో ఏకసభ్య కమీషన్ రాజీవ్‌మిశ్రాకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.విజయ్, జాయింట్ సెక్రటరీ రత్నకు మార్, మండల అధ్యక్షులు సురేష్, బాలముని, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న మాలమహానాడు నాయకులు

## వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

అనంతపురం రూరల్, జనవరి 20 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా అధ్యాయన ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలుపరచు విషయమై విద్య,ఉద్యోగ ,ఆర్థిక రాజకీయ సంక్షేమ,రంగాలలో సమానా వాటా మరియు వారి అభివృద్ధి కై రాష్ట్రంలో స్మశాన వాటిక లు,కాలువలు సిమెంట్ రోడ్లు,వ్యవసాయభూమి ,మెఘ లేదార్ పార్క్,చిన్న చేతి వృత్తి పరిశ్రమలు, నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టు పనులాల్లో మౌలిక వసతుల కల్పనాతోపాటుఅంటరానిత నం,కులనిర్మూల నకైవర్గీకరణఅత్య వసరమణిభారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పొందుపరిచిన 15 ఎస్సీ రిజర్వేషన్లను 59 కులాలకు సమన్యాయం జరగాలని జనాభా దామాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ గా విభజించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు మా గ్రామంలో విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నాము అందులో భాగంగా 1950 సంవత్సరం నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 59 కులాలలో ఉన్న ఒకే మాల కులం ఈ యొక్క రిజర్వేషన్లను దాదాపు గా 13 అనుభవిస్తున్నందున మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో 1994 నుండి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా వీరోచితమైన పోరాటాలు చేసి మా జాతికి అభివృద్ధి చేసుకోవాలని చేస్తున్న నేపథ్యంలో 1965లో లోకూర్ కమిషన్ ఆతర్వాత 1996లో రామచంద్ర రాజ్ కమిషన్ రూప కల్పన మేరకు ఏబీసీడీలుగా వర్గీకరించడం ఆ తరువాత కే.ఆర్.నారాయణ ఆమోదంతో పూర్తి స్థాయి వర్గీకరణ ద్వారా కొంత ప్రయోజనాలు ఉన్న ఆ తర్వాతస్వార్థపరులైనటువంటి మాలలు సుప్రీం కోర్టుకు వెళ్లి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని గౌరవ సుప్రీంకోర్టు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉందని అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా వర్గీకరణచేసుకోవాలని ఇచ్చినతీర్పుప్రకారంగత 0సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేసి మరోసారి 2008లో ఉషామహారా కమిషన్ రిపోర్ట్ మేరకు వర్గీకరణ విషయంలో తారతమ్యాలు ఉన్నాయని వాటిని జనాభా దామాషా ప్రకారం ఏబిసిడిలుగా చేయాలని అట్టడుగున ఉన్న పేదలకు వర్గీకరణ ఫలాలు అందాలని తెలియజేసింది ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వర్గీకరణ చేయడానికి సిద్ధపడింది అయితే సుప్రీం కోర్టులో వర్గీకరణ విషయం పెండింగ్లో ఉన్నందున సుప్రీం కోర్టు ధర్మశనం ఆగస్టు ఒకటి 2024న ఇచ్చిన సుప్రీమ్ కోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకి వర్గీకరణ చేసుకొని అధికారాలు ఉన్నాయని తెలియజేయడం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు జిల్లాల వారీగా జనాభా దామాషా ప్రకారంగా వర్గీకరణ చేయడానికి కంకణ బద్ధులై విశ్రాంతి ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా గారిని నియమించిన వెంటనే తమరు 13 జిల్లాలలో అధ్యాయనం చేయడానికి విద్య, ఉద్యోగ, సంక్షేమ రాజకీయ పరంగా 59 కులాలలో ఏకులాలు అభివృద్ధి చెందినాయి ఏకులాలు అభివృద్ధి చెందలేదు అని తెలుసుకోవడానికి 2024 డిసెంబర్ 16వ తేదీ నుండి 2025 జనవరి 6వ తేదీ వరకు 11 జిల్లాలలో అధ్యయనం పూర్తి చేసుకొని వర్గీకరణ చేయాలని అనేక వినతులు అందుకొన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాకు వన్ మాన్ కమిషన్ చైర్మన్ వస్తున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉపకులాలతోపాటు మిగతా 57 కులాలు తమ వినీతి పత్రాలను అనంతపురం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో సమర్పించడా నికి మాగ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, గృహనిర్మాణాలు, భూమి కొనుగోలు పథకం కాని,స్కిల్ డెవలప్మెంట్ గాని ఉద్యోగ నియామకాలుగాని కర్షకులకు కార్మికులకు ఎలాంటి లబ్ధి జరగ లేదని విజ్ఞప్తి చేస్తున్నాం అందుకనే అనంతపురం జిల్లా కరువు జిల్లా ఎడారి కాబోతున్న జిల్లా ఈ ప్రాంతంలో వ్యవసాయం చేయడానికి భూములు లేక వ్యవసాయ కూలీపనులు చేసుకోవడానికి అవకాశం లేక ఉపాధిలేకకర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవనం చేయుచున్నాము మా పిల్లలు అభివృద్ధి చెందాలన్నా విద్య అవకాశాలు అభివృద్ధి అవసరం, చదువుకున్న టువంటి విద్యార్థులకు ఉద్యోగాల అవసరం, ఇతర సంక్షేమ పథకాలు అదే విధంగా రాజకీయ అభివృద్ధికి ఎస్సీ లో 58 కులాలకు వర్గీకరణ అత్యవసరమని విజ్ఞప్తి చేసిన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్దన్న రాష్ట్ర అధ్యక్షులు, రమణ రాయలసీమ అధ్యక్షులు, చెన్నంపల్లి ఓబులేసు, ముత్యాలు, ఆలమూరు రామకృష్ణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దిమ్మగుడు రామాంజి,జిల్లా అధ్యక్షుడు, దిలీప్ యువసేన అధ్యక్షుడు, నాగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మారుతి ప్రసాద్, రాష్ట్ర నాయకుడు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు.

## బిసి వెల్ఫేర్ డిడిపై చర్యలు తీసుకోవాలి

### - ఫిర్యాదు దినోత్సవంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆర్‌సిపి నాయకులు

కదిరి, జనవరి 20 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిందని, ఈ మేరకు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆర్‌సిపి నాయకులు జిల్లా కేంద్రంలో జరిగిన ఫిర్యాదుల దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ కమ్యునిస్టు నాయకులు మున్నా, రామచంద్రలు మాట్లాడుతూ.. బిసి వెల్ఫేర్ డిడి నిర్మలా జ్యోతి సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల అసందర్భ బదిలీల్లో లక్షల రూపాయల ముడుపులు తీసుకుని ఇష్టా రాజ్యంగా బదిలీలు చేసిందన్నారు. ఒక్కొక్క హెచ్‌డబ్ల్యూఓ, వర్కర్ బదిలీ, డిప్యూటేషన్, ఇన్‌చార్జ్‌లకు రూ.50వేల నుంచి లక్ష50వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రత్యేకంగా కదిరి, ధర్మవరం, ఏబిసి డబ్ల్యూ పరిధిలో వార్డెన్లను జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా విచారిస్తే ఈమె అవినీతి లీలలు బయటపడుతాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి నిర్మలా జ్యోతి అక్రమాలపై విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య శిభిరం

కూడేరు, జనవరి 20 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రం లోని కూడేరులో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిభిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశువుల ఆరోగ్య శిభిరాలు నిర్వహించబడుతాయని అన్నారు. మొదటగా కూడేరు గ్రామంలో పశువుల ఆరోగ్య శిబిరం నిర్వహించడమైంది. అందులో పశువుల ప్రథమ చికిత్స 43, దూడలకు నట్టల నివారణ మందులు 47, పెద్ద పశువుల నట్టల నివారణ మందులు 98, చూడి పరీక్ష నిర్ధారణ 6, కృత్రిమ గర్భదారణ 1, పశువుల ఆరోగ్య శిభిరంలో పరీక్ష చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి, ఏహెచ్‌ఏలు భవాని, యశోద, దామో దర్ రామాంజి, రఘు వర్దన్ వైద్య సిబ్బంది పాల్గొనగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కూడేరు గ్రామ సర్పంచు లలితమ్మ, నాయకులు బాట వెంకటేష్, జయప్రకాష్‌గౌడ్, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, ధనుంజయ, మదమంచి దామోదర్‌నాయుడు, చిన్న ఈశ్వరయ్య, రామచంద్రపురం వెంకటప్ప, గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిభిరం పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ముదిగుబ్బ, జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముదిగుబ్బలో స్థానిక పాముదుర్తి క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా ఆర్టీసి బస్సు ఢీ కొన్న సంఘటనలో సరోజమ్మ అనే మహిళ గాయపడింది. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం నుండి కదిరి వైపు వెళుతున్న ఆర్టీసి బస్సును గమనించకుండా రోడ్డు పక్కనే ఫుట్‌పాత్‌పై వున్న సున్నపు దుకాణంలోకి సరోజమ్మ వెళ్లేందుకు రోడ్డు దాటుతుండడంతో బస్సు ఢీ కొంది. చుట్టుపక్కల వారు గమనించి గాయపడిన ఆమెను నడిరోడ్డుపై నుండి పక్కకు తీసుకెళ్లారు. అనంతరం 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆ వాహనం వచ్చేలోపే తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో ముదిగుబ్బ ప్రభుత్వాసుపత్రికి ఆటోలో తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి రక్తం ఎక్కువ పోతుండడంతో మెరుగైన వైద్యం కోసం108లో బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు.

**ప్రమాదాలకు కేరాఫ్ పాముదుర్తి క్రాస్ :**

పాముదుర్తి క్రాస్‌లో నిత్యం రద్దీ వుండడంతో ఇక్కడ ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూడా ఒక లారీ ఇక్కడ బీభత్సం సృష్టించడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో ఒకవైపు బాలుర పాఠశాల, ఆ పాఠశాల ఎదురుగా బాలికల ఉన్నత పాఠశాల వుండడంతో నిత్యం విద్యార్థులు ఆ రహదారి గుండా పాఠశాలలకు వచ్చి వెళుతుంటారు. పాఠశాల సమీపంలో ఇరువైపులా విచ్చలవిడిగా చిల్లర దుకాణాలు ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేయడంతో కనీసం మనుషులు నడవడానికి కూడా వీలులేకపోవడంతో ప్రయాణీకులతో పాటు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చేయి కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా ముందు జాగ్రత్తగా అధికారులు స్పందించి అక్కడ వెలసిన దుకాణాలను తీసివేయించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వీఆర్‌కు నల్లమాడ ఎస్పై దాదాపీర్

నల్లమాడ జనవరి 20 ప్రభాతవార్త,

నల్లమాడ ఎస్సైగా పనిచేస్తున్న దాదాపీర్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ.రత్న వీఆర్‌కు పంపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని కమ్మ వారిపల్లి వద్ద కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్న ఎస్సై వారిని కేసు లేకుండ వదిలి పెట్టేందుకు రూ.10వేలు లంచం తీసుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తి చిత్రీకరించిన ఫోటోలు, వీడియోలు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు చేరవేసినట్లు సమాచారం. దీన్ని సీరియస్‌గా తీసుకున్న ఎస్పీ వీ.రత్న ఎస్సై దాదాపీర్‌ను వీఆర్‌కు పంపుతూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం ఎస్సై దాదాపీర్ వీఆర్‌కు వెళ్లారు. దీంతో పాటు ఎస్సైపై ఇది వరకే పోలీస్ ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. నల్లమాడ ఎస్సైని వీఆర్‌కు విషయం స్థానింగా చర్చనీయాంశంగా ఉంది.



ఎస్సై దాదాపీర్

## ప్రశాంతంగా ఊరు దేవర కార్యక్రమాన్ని చేసుకోవాలి

కూడేరు, జనవరి 20 ప్రభాతవార్త

కూడేరు మండలంలో కడదరకుంట, ముద్దలాపురం, ఉదిరిపికొండ గ్రామాలలో ఊరు దేవర కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కావున దేవర కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారు. కాబట్టి గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఊరు దేవర కార్యక్రమాన్ని ఆయా గ్రామాల పెద్దలు ప్రజలు తగు జాగ్రత్తలతో ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా దేవర కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలను కూడేరు సిఐ రాజు ప్రజలను కోరారు.



మాట్లాడుతున్న సిఐ రాజు

## నేటి నుండి ఆధార్ క్యాంపులు

పుట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో మంగళవారం నుండి మొబైల్ స్పెషల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21, 22 తేదీల్లో కోమటికుంట్ల, కడవకల్లు, మడుగుపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 23, 24 తేదీల్లో బాలాపురం, చెర్లోపల్లి, కుమ్మనమల గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 27, 28న పుట్లూరు, అరటకవేముల, వెల్లుట్ల, 29, 30, శనగలగూడూరు, కందికాపుల, మడుగుపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ప్రజలు ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

## విందు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు

అమడగూరు, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్‌లో బిజెపి జిల్లా నాయకులు, జనచైతన్య ఏపి స్టేట్ ఇన్‌చార్జ్ జి.ఆదినారాయణ స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ నాగోతు రమేష్‌నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు తలపుల గంగాధర్, రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏఆర్ఓ మేడికుర్తి హరి, జిల్లా నాయకులు కుంచపు రమణ, తదితరులు పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్ష ఎన్నికల నియామకం జరుగుతున్న నేపథ్యంలో వారు పుట్టపర్తికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మహమ్మదాబాద్‌లో బిజెపి జిల్లా నాయకులు జి.ఆదినారాయణ ఇచ్చిన విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి చేపడుతున్న పథకాల గురించి ప్రజలకు తెలియచేసి అర్హులైన వారికి అందేలా చూడాలని వారు తెలియచేశారు.



విందులో పాల్గొన్న దృశ్యం

## 2025 స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపియుఎస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమరావతి ఆసుపత్రి సౌజన్యంతో 2025 ఆపస్ స్టిక్కర్ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగింది. స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ అమరావతి ఆసుపత్రి ఎండి అయినటువంటి అంకె ముత్యాలన్న చేత ఆవిష్కరించడం జరిగింది. అమరావతి ఆసుపత్రిలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇహెచ్‌ఎస్ కార్డు కింద మెరుగైన నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. స్టిక్కర్ క్యాలెండర్‌కు సహకరించిన ఎండికి జిల్లా శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్‌నాయుడు, జిల్లా క్యాదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



2025 స్టిక్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## 22న ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ఈనెల 22వతేదీ బుధవారం స్వాతినక్షత్రం పూజలు ఘనంగా నిర్వహించన్నారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు ఇంద్రస్వామి స్వామివారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమంజనసేవ, తోమాలసేవ, సహస్ర నామార్చానసేవ, మహా నివేదన శాతుమొరై, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం, ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు, ఆలయ నిర్వాహకులు తెలియచేశారు.



శ్రీలక్ష్మీనరసింహస్వామి

## వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన మాల సంఘం నాయకులు.

అనంతపురం రూరల్ జనవరి 20 ప్రభాతవార్త : మాల సంక్షేమ ఐక్య వేదిక అధ్యక్షులు కోట్ల గంగాధర్ అధర్యం లో ఎస్సీ వన్ మాన్ కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్ర కు ఉమ్మడి అనంతపురం జిల్లా లోని 30 మాల సంఘాలప్రతినిధులు అధ్యక్షులు కలసి రాజ్యాంగం విరుద్ధమైన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వద్దుఅని కోరుతూ వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2025 కేంద్ర జనాభా లెక్కలు చేసి, 2/3 వంతు పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాతవర్గీకరణ చేయాలని వారు అభిప్రయపడ్డారు.



వినతి పత్రం అందజేసి న మాల సంఘాల నాయకులు.

## భారతీయ జనతా పార్టీ-ఆంధ్రప్రదేశ్ సంస్థాగత నోటిఫికేషన్

నంబులపూలకుంట, జనవరి 20 ప్రభాతవార్త

సంస్థాగత ఎన్నికల నిర్మాణంలో భాగంగా జిల్లా అధ్యక్షులు ఎన్నిక ప్రక్రియకు సంబంధించి, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచన మేరకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు ఈ ఓటింగ్‌లో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా షేక్ బాబ్జాన్ ఎన్‌పి కుంట మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.



మండల అధ్యక్షులు షేక్ బాబ్జాన్

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

పుట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 66 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి వెంకటసుబ్బయ్య, వెంకట్రాంరెడ్డి, జి.రామశేఖర్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందా శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా చొరవ చూపాలి. వన్ మ్యాన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన తాటికొండ నారాయణ,శిరిశాల రాంబాబు.

అనంతపురం రూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

బేడ బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్ అందించే విధంగా కృషి చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు బేడ బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కులాస్థులకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ ను కోరడంతో కమిషన్ రాజీవ్ రంజన్ సానుకూలంగా స్పందించి బేడ బుడగ జంగాల సమస్యల పైన స్పందిస్తూ మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు తాడకొండ కొండల్ శిరిశాల అంజి,శిరిశాల మల్లీ బలగోల్ల కుళ్లాయప్ప, తాడికొండ పెద్ద ఎల్లయ్య విభూది సుంకన్న తాడికొండ జమ్మన్న సిరవాటి కుళ్లాయప్ప విభూది పుల్లయ్య ఇప్పి గుల్బర్గా కొండపల్లి గిడ్డయ్య విభూది కుళ్లాయప్ప, నాగేంద్ర చిన్న మారన్న రాసుట్టి కుల్లయప్ప మోతి దస్తగిరి తాటికొండ కుల్లాయప్ప శిరిశాల రమేష్ రుద్రాక్షల అంజి,మోతి ఎర్రస్వామి నారాయణస్వామి మాధవ.శిరిశాల పవన్ సిరిగిరి సూరి సిరిగిరి జమ్మయ్య సుధాకర్ మోతి రాజు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి కాలేయ మార్పిడికి 10 లక్షల మంజూరు చేయించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేసిన మంత్రి కార్యాలయ సిబ్బంది



సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాన్ని అందిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం జనవరి 20, ప్రభాతవార్త

కాలేయ సమస్యతో బాధపడుతున్న చిన్నారి కాలేయ మార్పిడి చికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని నేసే పేటకు చెందిన కొత్త అనిల్ కుమార్, కొత్త అనిత ల కుమార్తె 3సంవత్సరాల నిహాన్వి పుట్టుకతో కాలేయ సమస్యతో బాధపడుతుండేది. వైద్యుల సలహా మేరకు కాలేయ మార్పిడి చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసి తమ చిన్నారి చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా కోరారు. హైదరాబాదులోని గ్లెన్ఈగల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి కాలేయ మార్పిడి ఆపరేషన్ కోసం మంత్రిగారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌తో పాటు మంత్రిగారి లేఖను మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ సోమవారం చిన్నారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రి వారికి ఆదేశించారని, చిన్నారి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రిఆకాంక్షిస్తున్నారన్నారు. తమ చిన్నారి ప్రాణాలను నిలబెట్టడం కోసం మంత్రివర్యులు సత్య కుమార్ గారు చేసిన సహాయానికి ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, ఎర్రజోడు లోకేష్, జుటూరు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

అగళి, జనవరి 20 ప్రభాతవార్త



సమావేశానికి హాజరైన సిసిలు

అగళి డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో 2025-26 సంవత్సరానికిగాను ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడానికి సమావేశాన్ని నిర్వహించారు. ఎల్‌సి కాంతరాజు, ఏపిఎం సురేష్‌లు సిసిలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ప్రణాళికలో బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, సిఎఫ్, బ్యాంకులింకేజ్ తదితర విషయాలపై ప్రత్యేకంగా చర్చించి ప్రణాళికలు రూపొందించారు. ఈకార్యక్రమంలో సిసిలుఓబుళరాజు, నరసప్ప, దేవరాజు, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి ముందే అధ్వానంగా ఉన్న స్త్రీ నిధి భవనం

### - పెచ్చులూడి కిటికీలు ధ్వంసం

అగళి, జనవరి 20 ప్రభాతవార్త



అధ్వానంగా ఉన్న స్త్రీ నిధి భవనం

రూ.25 లక్షల అంచనా వ్యయంతో మండల కేంద్రంలో స్త్రీ నిధి భవనాన్ని నిర్మించారు. అది ప్రారంభించకుండానే అధ్వానంగా చేరి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కిటికీలు, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు ధ్వంసమయ్యాయి. పై పెచ్చులు ఊడి భవనం మొత్తం కారుతోంది. భవనం చుట్టూ ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. భవనాన్నినిర్మించారు కానీ సరైన సమయంలో దాన్ని ప్రారంభించలేదు. నిర్మించిన కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించడం ఆలస్యం కావడం మూలంగా అప్పుడు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో రూపొందించిన భవనం అద్వాన స్థితికి చేరుకుంది. దాన్ని పున:నిర్మించాలంటే మరో 10లక్షలు అవసరం అవుతాయని ఏపిఎం సురేష్ తెలిపారు. గతంలో దాని మరమ్మత్తుకు రూ.5 లక్షలను విడుదల చేస్తే ఆ సాఫ్ట్ వేర్ మారడంతో రూ.5లక్షలు అందుబాటులో లేకుండా పోయాయి. సాఫ్ట్ వేర్ మారిన కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు చొరవ చూపి స్త్రీనిధి భవన పున:నిర్మాణానికి మరో 10 లక్షలు విడుదల చేస్తే ఆ నిర్మాణం పూర్తి అవుతుందని చిన్నా చితక పనులను పూర్తి చేసి ప్రారంభించుకోవచ్చు. సదరు విషయాన్ని కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందించారు. డిఆర్‌డిఏ వెలుగు సిబ్బందితోపాటు మహిళా సంఘాల సమావేశాలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అధ్వానంగా ఉన్న స్త్రీ నిధి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# బిసి , ఈబీసీలకు రుణాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం



ఎంపిడిఓ రామారావు

అమరాపురం జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో అర్హత కలిగిన బిసి మరియు ఈ బీసీ జాబితాలో అర్హత కలిగిన అభ్యర్థుల నుండి వ్యక్తిగత ఎంప్లాయిమెంట్ పథకం కింద రుణాలను అందించడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. స్లాబ్ 1కింద ఒక లక్ష నుండి రెండు లక్షల లోపు, స్లాబ్ 2 లో రెండు లక్షల నుండి 3 లక్షల లోపు, స్లాబ్ 3 లో 3 లక్షల నుండి నాలుగు లక్షల లోపు రుణ సౌకర్యాన్ని 50 శాతం సబ్సిడీతో అందించడానికి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈ బీసీ జాబితాలో ఉన్న అర్హత కలిగిన రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య లబ్ధిదారులు కూడా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మీడియం యందు జనరిక్ ఫార్మసీ క్రింద బిసి, ఈ బీసీ కులాలవారు దరఖాస్తు చేసుకోవచ్చని ముఖ్యంగా బి ఫార్మసీ, డి ఫార్మసీ సర్టిఫికెట్లు కలిగి అర్హత కలిగిన వారు 8 లక్షల రూపాయల రుణ సౌకర్యాన్ని సబ్సిడీ రూపంలో ఏపీ బీసీ సి ఎఫ్సి క్రింద 50 శాతం సబ్సిడీక్రింద బ్యాంకు లోన్ పొందడానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పై సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పథకం కింద మరియు జనరిక్ ఫార్మసీ క్రింద బీసీ, ఈబీసీ కులాల్లోని అర్హత కలిగిన వ్యక్తులు 21 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు, పదవ తరగతి పై విద్యార్హత, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# నాసన్,బెల్,ఎయిర్ బస్ నిర్వాసితులకు పునరావాసం ఇవ్వాలి

### - పేదల ఆధీనంలో ఉన్న సాగు భూములు, ఇండ్ల స్థలాలకు హక్కులు ఇవ్వాలి - ప్రజా దర్బారులులో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంత్రికి వినతి

సోమందేపల్లి జనవరి 20 ప్రభాతవార్త



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నాసన్, బెల్, ఎయిర్ బస్ నిర్వాసితులకు పురావాసం కల్పించాలని, పేదల ఆధీనంలో ఉన్న సాగు భూములు, ఎడ్ల స్థలాలకు హక్కులు కల్పించాలని, పెత్తందారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని ప్రజా దర్బార్ లో మంత్రి సవితమ్మకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వినతిపత్రం అందించారు. సోమవారం సోమందేపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ప్రజా దర్బార్ నిర్వహించారు. జిల్లావ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పలు విషయాలు మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో ప్రధానమైనవి సోమందేపల్లి నక్కలగుట్ట వద్ద ప్రభుత్వం పేదల ఇండ్ల స్థలాల కోసం సేకరించిన భూమి సుమారు 25 ఎకరాలు వరకు కొంతమంది పెత్తందారుల చేతుల్లోఉంది. వాటి రక్షణకోసం అధికార పార్టీ రాజకీయాలను ఉపయోగించుకొంటున్నారని తక్షణం ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఇళ్లస్థలాలకోసం దరఖాస్తుచేసుకున్న పేదలకు పంచాలని కోరారు. నాసన్, బెల్, ఎయిర్‌బస్ భూనిర్వాసితులకు సుమారు 230 మందికి R R ప్యాకేజ్ చెల్లింపులకు సుమారు 10 కోట్లు అవసరం ఉందని నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమందేపల్లి, కోగిర, దేమాకేతే పల్లి గ్రామ దళితులు, మైనారిటీలు, తీదిలు ప్రభుత్వ భూములను సాగు చేస్తున్నారు. అదేవిదంగా సోమందేపల్లి, పాలసముద్రం, పెనుకొండ ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారని వీరందరికీ సాగు భూమిలో మరి యు ఇండ్ల పట్టాల హక్కులు కల్పించాలని కోరారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ R R తోపాటు సాగు భూములు, ఇండ్ల స్థలాలు విషయాలు దృష్టిలో ఉన్నాయని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు భూ నిర్వాసితులు నారాయణప్ప , వెంకట్రాంరెడ్డి , గంగమ్మ , సాగుదారులు అంబికా , శ్యామల , వరలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలి

### - పెట్టుబడి రాయితీ రూ 20,000వేలు రైతులకు వెంటనే అందించాలి.

### - సిపిఐ నాయకులు డిమాండ్.

కనగానపల్లి జనవరి 20 ప్రభాతవార్త



తాహశీల్దార్ జీవి ప్రసాద్ కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు.

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం మండల సిపిఐ నాయకులు తహసిల్దార్ జీవి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మెండెం బాలరాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగొండ మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలో భాగమైన హంద్రీనీవా ద్వారా పిల్ల కాలువలు తవ్వించి లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని కూటమి ప్రభుత్వము హామీ ఇవ్వడం జరిగిందని వాటిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతుకు ఏడాది పెట్టుబడి కింద 20 వేల రూపాయలు జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు సకాలంలో వర్షాలు కురవక చాలా నష్టాల్లో ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతుకి వెంటనే రూ 20000 వేల రూపాయలు విడుదల చేసే విధముగా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పసల నాగరాజు, నాయకులు వడ్ల గోవిందు రైతులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల సహకారం సంఘం ఏకగ్రీవ ఎన్నిక..

### - అధ్యక్షురాలుగా, గంగమ్మ, ఉపాధ్యక్షులుగా, పిపోతలయ్య



ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న సభ్యులు

చెన్నేకొత్తపల్లి, జనవరి, 20(ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం,లోని చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాదిండి, గ్రామంలో,గొర్రెలు,మేకల పెంపకందారుల సహకారసంఘం ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈసంఘానికి అధ్యక్షురాలుగా లీ.గంగమ్మ, ఉపాధ్యక్షులుగా శి.పోతులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే డైరెక్టర్లుగా మురళి,రమేష్, లక్ష్మినరసమ్మ, ఉమాదేవి, రామచంద్ర, లను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా,నాయకులు, రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ గారిని గౌరవ పూర్వకంగా వెంకటాపురం కార్యాలయంలో కలసి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# కందిపంటలో దిగుబడుల అంచనా వేసిన అధికారులు

బత్తలపల్లి, జనవరి 20 ప్రభాతవార్త



కంది పంటలు దిగుబడి అంచనా వేస్తున్న అధికారులు

ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన కంది పంటలో అధికారులు నిర్వహించిన పంట కోత ప్రయోగాలలో దిగుబడులను అంచనా వేశారు. సోమవారం మండల కేంద్రంలో అక్కమ్మ, కళావతి, గంగన్న, హరిప్రసాద్ సాగుచేసిన కంది పంటలో ఏవో ఒబిరెడ్డి, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మల పర్యవేక్షణలో అధికారులు కంది పంటలో దిగుబడిని అంచనా వేశారు. నలుగురు రైతులు సాగు చేసిన పొలాలలో నిర్వహించిన కంది పంట దిగుబడి కేవలం రెండు కేజీలలోపే దిగుబడి రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్స్ మంజునాథ్,హుస్సేన్ పీరా, చాంద్ బాషా, రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడు మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ జనవరి 20 ప్రభాతవార్త:



వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ

మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామంలో మహర్షి వాల్మీకి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేటగాడి నుండి మహర్షిగా ఎదిగిన తీరును వివరించారు అలాగే ప్రతి ఒక్కరూ మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్,లాయర్ శివకుమార్, రిటైర్డ్ ఆర్డబ్ల్యూఎస్ ఎఈ మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జీలు లక్ష్మీనరసప్ప భీమరాజు, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, రాజేంద్ర,వెంకటేష్, షబ్బీర్,బూదిపల్లి జయరామప్ప,గిరితిమ్మప్ప, కసాపురం చిత్తయ్య, నాగభూషణ్, రవిస్వామి,నాగరాజు,దానప్ప,కరియన్న, శ్రీకాంత్,తదితర వాల్మీకి సోదరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుండి పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

అమరాపురం జనవరి 20 ప్రభాతవార్త



పగలగొట్టిన హుండీ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం, గౌడనకుంట కు వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్న చెరువు ఆంజనేయ స్వామి దేవాలయం నందు గుర్తు తెలియని వ్యక్తులు హుండిని ఆదివారం రాత్రి పగలగొట్టి అందులో భక్తులు వేసిన డబ్బులను దోచుకుని వెళ్లినట్లు దేవాలయ నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ రామాంజనేయులు సందర్శించి ఉండి పగలగొట్టిన దృశ్యాన్ని పరిశీలించారు. దీనిపై దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుచున్నారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలతో రైతులకు మేలు జరుగుతుంది

బత్తలపల్లి, జనవరి 20 ప్రభాతవార్త



పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలతో పాడి రైతులు, గొర్రెల కాపర్లకు మేలు జరుగుతుందని వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, బత్తలపల్లి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పశు వైద్యాధికారి డాక్టర్ గుర్నాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లి, ఈదుల ముష్టూరు గ్రామాలలో పశు వైద్యాధికారులు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలలో 55 పశువులకు సాధారణ పరీక్షలు చేసి వైద్యం చేశారు,22 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు,5 ఆవులకు కృత్రిమగర్భధారణ,253 పశువులకు,6453 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాపించారు. బత్తలపల్లిలో నిర్వహించిన పశువైద్య శిబిరమును ధర్మవరం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ పరిశీలించి, రైతులకు తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సురేష్ నాయక్, పశువైద్య సహాయకులు, గోపాలమిత్రలు, పాడిరైతులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఇస్తిమా వేడుకలు

తాడిమర్రి జనవరి 20 (ప్రభాతవార్త)



ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ యంత్రాంగం



ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు.

మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ధర్మవరం కదిరి డివిజన్ల ఇస్తిమా కార్యక్రమం వేడుకలు విజయవంతంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈర్ష ద్వేషాలను వదలిసోదర భావంతో సమాజ సేవకు అంకితం అవ్వాలని బోధించారు. మహమ్మద్ ప్రవక్త బోధనలను ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. ఇస్తిమా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు కల్పించారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాలతో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ముదుగుబ్బ రూరల్ సీఐ శ్యామ్ రావు రామగిరి సీఐశ్రీధర్ బత్తలపల్లి సీఐ ప్రభాకర్ రావు ముదిగుబ్బ సిఐ శివరాముడు తాడిమరి ఎస్సై కృష్ణవేణి బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ పట్నం ఎస్ ఐ రాజశేఖర్ పోతుకుంట ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక భద్రతా ఏర్పాటు కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుష్టువ్యాధిపై ఇంటింటా సర్వే



వైద్యసిబ్బంది అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 20 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిదిలోని చెట్నేపల్లిలో సోమవారం వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి అమర్నాథ్ మాట్లాడుతూ కుష్టువ్యాధి నివారణకు అధునాతనమైన వైద్య చికిత్సలు వున్నాయని ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువను వెడల్పుచేసి ఆయకట్టుకు నీరిందించాలి

### - ఉపాధి హామీ పనులను కూలీలు, రైతులు వినియోగించుకునేలా చూడాలి - విలేఖరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప

హంద్రనీవా ప్రధాన కాలువను వెడల్పుచేసి డిస్ట్రిబ్యూటరీ, పిల్లకాలువల వ్యవస్థను పూర్తిచేసి జిల్లాలో ప్రతిపాధిత ఆయకట్టు 3 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప డిమాండ్ చేశారు. పట్టణంలోని సిపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలరంగయ్య, ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్‌తో కలిసి మాట్లాడారు. ఒ.నల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ పనులు చేయడానికి 900 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులను కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు తెలుస్తోందని అదే జరిగితే జిల్లాకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జిల్లాలో కంది, వరి కొనగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో రికార్డు స్థాయిలో 1.09 లక్షల హెక్టార్లలో కంది సాగుకాగా 85వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రైతులకు వచ్చిందని వ్యవసాయశాఖ అంచనాలు ఉన్నాయని ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనగోల్లు వెంటనే చేపట్టాలన్నారు. వరుసగా వేరుశెనగను సాగు చేస్తూ నష్టాలు చవిచూస్తూ వస్తున్న రైతులు వేరుశెనగకు బదులు కందిని అధికంగా సాగు చేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ మద్దతుధర 7,550 రూపాయలతో కొనగోల్లు ప్రారంభించకుంటే రైతులు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించి, దళారులపాలై నష్టపోవాల్సి వస్తుందన్నారు. మార్క్‌ఫెడ్ కొనగోలు నిధుల కోసం చేసిన ప్రతిపాదనను వెంటనే మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలోని మండలాల్లో అత్యధికంగా 21,540 హెక్టార్లలో వరి సాగుకాగా 1,35,113 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉందని ప్రభుత్వం కొనగోలు కేంద్రాలు పెట్టి ప్రతి గింజను కొనగోలు చేయాలన్నారు. ప్రభుత్వాలు మారినపుడల్లా క్షేత్ర సహాయకులను మారుస్తూ వస్తుండటంవల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సక్రమంగా జరుగడంలేదన్నారు. ఉపాధి పనులను కూలీలతోపాటు రైతులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జ్ఞానమూర్తి, సిద్దప్ప, శీనప్ప, వెంకటేశులు, రవికుమార్, మురళి, రామాంజినేయులునాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

**కౌలు రైతులకు షరతులు లేకుండా పంట రుణాలు ఇవ్వాలి:**

ప్రభుత్వం కౌలు రైతులకు షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య కోరారు. కౌలు రైతు చట్టాన్ని మార్చి లేదా రద్దుచేసి నూతన చట్టాన్ని తెస్తామని అమలు చేయలేదన్నారు. దేవాదాయశాఖ భూములు సాగు చేస్తున్న వారికి రుణాలు ఇవ్వడానికి సమగ్ర సమాచారం బ్యాంకర్లవద్ద ఉన్నా ఎలాంటి పురోగతి లేదన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేసి విద్యుత్ రంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. కేంద్రం రద్దు చేశామన్న నల్లచట్టాల స్థానంలో నూతనంగా మరిన్ని చట్టాలను తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు.

# అనుమతులులేని లేఅవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేయద్దు

### -సబ్ రిజిస్ట్రార్‌కు విన్నవించిన ఈఓఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓలు

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త



సబ్ రిజిస్ట్రార్ ఎస్.హనుమానాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న ఈఓఆర్‌డీ సతీష్‌కుమార్, లత్తవరం పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ, సర్వేయర్లు

లత్తవరం గ్రామ పంచాయతీ పరిధిలోని భూముల్లో అనుమతులులేని లేఅవుట్లలో ప్లాట్ల క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్‌కు ఈఓఆర్‌డీ సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆశీర్ బాబు, వీఆర్ఓ షేక్షావలి, సర్వేయర్ సురేంద్రకోరారు. పట్టణంలోని స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం గ్రామమాజీసర్పంచ్ బోదపాటిగోవిందప్పతోకలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూముల క్రయ, విక్రయాలు, భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మార్పులు చేర్పులు తీసుకొచ్చిందని అందుకు అనుగుణంగా అహుడా నియమ నిబంధనల మేరకు అనుమతులు పొందిన లేఅవుట్లలో మాత్రమే క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. కొందరు అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్లాట్ల విక్రయాలకు సిద్ధమవుతునాన్నరని అలాంటి వారిని ప్రోత్సహించవద్దని కోరారు.

# ఎస్‌సి గెజిట్‌లోకి ఇతర కులాలు రాకుండా నియంత్రించాలి

### -ఎస్‌సి వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు విన్నవించిన దళిత సంఘాల నాయకులు

గుంతకల్లు, జనవరి 20 ప్రభాతవార్త

ఎస్‌సి గెజిట్‌లోకి ఇతర కులాలు రాకుండా నియంత్రించాలని దళిత సంఘాల నాయకులు సోమవారం ఎస్‌సి వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్‌రంజన్‌మిశ్రా (విశ్రాంత కలెక్టర్)కు విన్నవించినట్లు తెలిపారు. 30 ఏళ్లుగా విద్యా,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయరంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న మాదిగ, ఉపకులాలకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఎస్‌సిలో వున్న 59 ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఏబిసిడిలుగా విభజించి మాదిగ దాని ఉపకులాల అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ, కెవెల్ స్వామిదాస్, అక్కులప్ప, సంపత్, గంగాద్రి, గంగాధరప్ప, గోవిందు, మహేంద్ర, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న దళిత సంఘాల నాయకులు

# రోడ్డు భద్రతపై ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అగళి, జనవరి 20 ప్రభాతవార్త

రోడ్డు భద్రత విషయంపై బిసి హాస్టల్ విద్యార్థులు అగళి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించడంతోపాటు మానవ హారంగా ఏర్పడి ప్లకార్డులు పట్టుకుని వేగం కన్నా ప్రాణం మిన్న, మద్యం సేవించి బండ్లు నడపరాదన్ననినాదాలు చేశారు. హెల్మెట్‌లు ధరించి వాహనాలు నడపాలని, వాహన చోదకులు తప్పనిసరిగా ఇన్సురెన్స్ చేయించుకోవాలని, ఇన్సురెన్స్ ఉంటే భద్రత ఉంటుందని, ఇళ్లల్లోని వారు మిమ్మల్ని నమ్ముకుని ఉంటారని, మత్తు పదార్థాలు సేవించి బండ్లు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణాలుపోయిన సంఘటనలు ఉన్నాయని, అందుకే మద్యంసేవించి బండ్లు నడపరాదని ఎఎస్ఐ బషీర్, జమేదార్ సూర్యప్రకాష్, నాయక్ తదితరులు తెలిపారు. ఎప్పుడు మంచి వాతావరణంలో బండ్లు నడపాలని తెలిపారు. ఈ ర్యాలీకి ప్రభుత్వం వాక్తాన్‌రాలీ పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అనిమేటర్ లకు, వివో లీడర్లకు అవగాహన సదస్సు


మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు వివో అనిమెటర్లకు, గ్రామ సమైక్య లీడర్లకు అవగాహన కార్యక్రమాన్ని మడకశిర ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం మండల సమైక్య కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అమరాపురం, హేమావతి, బసవనపల్లి ,వలస గ్రామాలలోని బ్యాంక్ మేనేజర్లు,మండల టిడిపి కన్వీనర్ గణేష్, ఏపీఎం ముత్యాలప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ మాట్లాడుతూ సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని లక్ష్యంతో బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణ సౌకర్యాన్ని మహిళలకు అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంఘాల పర్యవేక్షణ, పుస్తక నిర్వహణ, ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు తదితర కార్యక్రమాలపై అవగాహన సదస్సును కల్పిస్తున్నట్లు అని పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఉన్నతి సిఐఎఫ్ ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా ప్రతి సంఘాలకు రుణ సౌకర్యాన్ని అందించినట్లు అని పేర్కొన్నారు. మండల టిడిపి కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ సంఘాలను బలోపేతం చేయడానికి ఆనిమేటర్లు, గ్రామైక్య సంఘాల లీడర్లు కృషి చేయాలని పేర్కొన్నారు. మండలంలో కొన్ని గ్రామైక్య సంఘాల్లో డబ్బులు స్వాహ జరిగిందని ఇలాంటి వాటికి ఆస్కారం లేకుండా సంఘాల బలోపేతంపై కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సుజాతమ్మ, సుమ, పార్వతమ్మ, సీసీలు భాస్కర్ ,లక్ష్మీ నరసప్ప, నాగరాజు, వీరేష్, గోపాలకృష్ణ తదితరులు మరియు గ్రామ సంఘం లీడర్లు అని మీటర్లు పాల్గొన్నారు

# 26 నుండి శ్రీ దొడగట్టమ్మ , కరియమ్మ దేవతల 2వ వార్షికోత్సవం

అమరాపురం జనవరి 20 ప్రభాతవార్త


దొడగట్టమ్మ కరియమ్మ దేవతల దృశ్యం

మండలపరిధిలో కలుకూరు గ్రామం వద్ద వెలిసిన శ్రీ దొడగట్టమ్మ , కరియమ్మ దేవతల రెండో వార్షికోత్సవ వేడుకలను ఈనెల 26, 27వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయఅధ్యక్షులుపూజారి గురుదేవప్ప, కార్యదర్శి పేలుబండ రామన్న, ఉపాధ్యక్షుడు కాంతరాజులు తెలిపారు. 27న దొడగట్టమ్మ కడియం దేవత ఉత్సవమూర్తులను చిట్టనడుకు గ్రామం నుండి హాలుకూరు దీన్నే గుడి వద్దకు ఊరేగింపుగా తీసుకొని రావడం,27 న దొడగట్టమ్మ, కరియమ్మ దేవతలకు గంగా పూజ మరియు దుర్గా హోమం నవగ్రహ హోమం వాస్తు హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు విశేష పూజలు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# అదార్ కార్డులు నమోదు చేసుకోండి. ఎంపిడిఓనందకిషోర్

బ్రహ్మ సముద్రం.జనవరి 20. ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల నందు ప్రత్యేక ఆధార్ నమోదు కేద్రాలను ఈ క్రింది.తెలిపిన గ్రామాల యందు షెడ్యుల్ మేరకుజరుప బడునని కావున ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి.డిఓ.నంద కిషోర్ పత్రికా ముఖంగా ప్రజలకు తెలియ చేశారు మండల పరిధిలోని గ్రామాల యందు 21.01.2025.నుండి 22 012025.వరకు ఎరడికెర గ్రామసచివాలయం నందు.మరియు.23.01 2025.నుండి 24 .01.2025వరకు పడమటి కోడి పల్లి గ్రామ సచివాలయం నందుమరియు.27.01 2025.నుండి 28.01.2025వరకు పోలేపల్లి అంగన్వాడీ సెంటర్ బై రవాని తిప్ప గ్రామ సచివాలయం నందు మరియు 29.01.2025.నుండి 30.01.2025. వరకు గుండిగానిపల్లి గ్రామ సచివాలయం నందు ఆధార్ నమోదు క్రార్య క్రమం నిర్వహించడం జరిగు తుందికావున ఈ సదవకాశం వినియోగించుకొని ఆధార్ నమోదుఎన్రోల్మెంట్ చేయించుకోనివారు మరియు.6 సంవత్సరంల లోపు పిల్లలకు పేర్లు చేర్పులు మార్పులు చేసుకోవాలని ఎంపిడిఓ ప్రజలకుతెలియచేయడం జరిగింది.

# వ్యాసాపురం గ్రామంలో మొదలైన భూముల రీసర్వే

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో సోమవారం భూముల రీసర్వే ప్రారంభమైంది. గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వేను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తూ మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. పట్టాదారు రైతులకు ఫామ్-19 ద్వారా నోటీసులు అందించి వారి సమక్షంలో భూములను పరిశీలించి హద్దుల మేరకు కొలతలు మోదలు పెట్టారు. ఉదయం గ్రామ సర్పంచ్ సీతారాములుతో కలిసి రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కుమార్ భూమిపూజ చేసి రీసర్వేను ప్రారంభించారు. గ్రామంలో 144 సర్వే నంబర్లలో మొత్తం 2,618.85 ఎకరాల భూమి ఉండగా 468 మంది పట్టాదారు రైతులు ఉన్నారు. జీపీఎస్ సిస్టం ద్వారా అంక్షాంశాలు, రేఖాంశాలు ఆధారంగా 4 నెలలపాటు రీసర్వే కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వీఆర్‌ఓలు భాస్కర్, ఉలిగప్ప, గ్రామ సర్వేయర్లు ప్రశాంత్‌కుమార్, సంతోష్, వినోద్‌కుమార్, జయరాములు, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేదార్ నాథ్ స్వామి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

బ్రహ్మ సముద్రం.జనవరి.20. ప్రభాతవార్త


స్వామి వారి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే

బ్రహ్మసముద్రం మండలపరిధి లోని ముప్పలకుంట గ్రామంలోవెలసిన శ్రీ శాంతలింగేశ్వర స్వామి తపోక్షేత్రం నందు 26అనుష్టానోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేదారనాథ్ ఆస్థాన స్వామి డాక్టర్ నాల్వాడి శాంతలింగ శివాచార్య స్వామి హాజరయ్యారు . ఆలయంలో సోమవారం ఉదయం కుభాభిషేకం, గంగపూజ, ధ్వజారోహణం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, స్వామి వారి నీ.దర్శించుకుని వారి ఆశీర్వాదం పొందారు ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ ఎంపీపీ రామచంద్రప్ప, మాజీ వైస్ ఎంపీపీ చిత్తప్ప తదితరులు స్వామి వారి ని దర్శించుకున్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు

కంబదూరు, జనవరి 20, ప్రభాతవార్త


పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రం ఉన్న పశు వైద్యశాల యందు సోమవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భస్థ దశలో ఉన్న పశువులకు, అనారోగ్యానికి గురి అయిన మూగ జీవాల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడానికి ఈ రోజు నుండి జనవరి 31 వరకు ప్రతి ఆర్బీకేల యందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఏడి నాగలింగేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరాలను టిడిపి నాయకులు కరణం రామ్మోహన్ చౌదరి, లక్ష్మినారాయణ,మాజీ సర్పంచ్ శ్రీరాములు , వైకాపా నాయకులు జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు,రాళ్ల అనంతపురం భీమేష్ వేర్వేరుగా ప్రారంభించారు. ప్రభుత్వాశయాలను నీరు కార్చకుండా లక్ష్యం నెరవేరే దిశగా రైతుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పశు సిబ్బంది పై ఉందని వారన్నారు.ఈ శిబిరం లో పశు వైద్యాధికారి సమతా రెడ్డి,ఎల్ ఎస్ ఏ పద్మజ,గోపాల మిత్రలు అక్కులప్ప,రామాంజి,ఏహెచ్ఏలు భరత్ ,ఉమాదేవి, శ్వేతారెడ్డి,అరుణ,సుజాత, అశ్విని ,రవికుమార్ పాల్గొన్నారు

# ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలపై జేఏసీ నేతల వినతి

కంబదూరు ,జనవరి 20 ,ప్రభాతవార్త


జేఏసీ నేతలు అర్జీ ఇస్తున్న దృశ్యం

మండలంలోని పలు గ్రామాలలో ఎస్సీలు సామాజిక, సాంస్కృతిక అంశాలలో ఎదుర్కొంటున్న కుల వివక్షతను రూపుమాపాలని సోమవారం అనంతపురం కలెక్టరేట్ భవన్లో ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజు రంజాన్ కు ఎస్సీ ఎస్టీ జేఏసీ కంబదూరు మండల అధ్యక్షుడు దాబాబా రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సమాజంలో స్వేచ్ఛ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగంలో ఎస్సీలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ చేయాలని అర్జీలో పేర్కొన్నారు. ప్రధానంగా షెడ్యూల్ కులాలు ఆర్థికపరమైన వెనుకబాటుతనంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ,ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అర్జీ రూపంలో వారు తెలియజేశారు. అర్జీ ఇచ్చిన వారిలో గౌర అధ్యక్షులు శివన్న తిమ్మాపురం కమిటీ అధ్యక్షులు మారుతి వెంకటేశులు జంబుగుంబ హనుమంతరాయుడు,నరసింహమూర్తి పాల్గొన్నారు.

# ప్రారంభమైన లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

-మోపిడిలో పర్యవేక్షించిన రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ, హెల్త్ ఎడ్యుకేటర్

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) సర్వే సోమవారం నుండి ప్రారంభమైంది. మండల పరిధి లోని మోపిడి గ్రామంలో జరుగుతున్న సర్వేను రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ పర్యవేక్షించి సర్వే నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ కేటాయించిన గృహాలను సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు వివరించి అనుమానాస్పద కేసుల వివరాలు నమోదు చేసి వైద్యాధికారి వద్దకు రెఫర్ చేయాలని సూచించారు. అసంక్రమిత వ్యాధులను గుర్తించే సర్వే (ఎన్‌సీడీసీడీ) సర్వేను పర్యవేక్షించి సర్వే వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్ఓ ప్రియ హెబ్సిబా, ఏఎన్ఎం అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి భీమేష్‌బాబు మృతి

-ఇటీవలే రెండు స్టంట్లు కూడా వేయించుకున్న వైనం


గుండెపోటులో మృతి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి వడ్డే భీమేష్‌బాబు

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి వడ్డే భీమేష్‌బాబు (47) గుండెపోటుతో మృతి చెందాడు. గత వారం రోజుల క్రితం ఆయన గుండె పోటుకు గురికాగా రెండు స్టంట్లు వేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం పరీక్షల కోసం అనంతపురం వెళ్లి తిరిగిరాగా మళ్లీ గుండెపోటు వచ్చిందని దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు వడ్డే భీమేష్‌బాబుకు భార్య శివగంగమ్మ, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వడ్డే భీమేష్‌బాబుది వ్యవసాయ ఆధారిత కుటుంబంకాగా 10 టీవీలో సుదీర్ఘకాలం ఉరవకొండ నియోజకవర్గ విలేఖరిగా పనిచేసి ప్రస్తుతం ఒక ప్రముఖ శాటిలైట్ ఛానల్‌లో విలేఖరిలో పనిచేస్తున్నట్లు సమాచారం.

# 2021 డిసెంబర్ 9న ఎస్‌కేఎంకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-53 రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న జగ్జీత్‌సింగ్ దల్లెవాల్ ప్రాణాలు కాపాడాలి -ఉరవకొండలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు రైతు సంఘం నిరసన


మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

2021 డిసెంబర్ 9న భారత ప్రభుత్వం ఎస్‌కేఎంకు ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలును చేసి గత 53 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లెవాల్ ప్రాణాలను కాపాడాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. భారత రైతాంగ డిమాండ్లను విస్మరించిన మోదీ ప్రభుత్వ వైఖరిపై రైతు సంఘం సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపతి మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ జగ్జీత్ సింగ్ దల్లెవాల్ గత ఏడాది నవంబర్ 26 నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తుండగా ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి విలువైన ప్రాణం పోతే అది దేశానికి పెద్ద విషాదమని కేంద్రం వెంటనే చర్చలు జరిపి జగ్జీత్ సింగ్ దల్లెవాల్ ప్రాణాలు కాపాడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ల కోసం జాతీయ విధాన చట్టాన్ని (ఎన్‌పీఎఫ్ఏఎం) జారీ చేసిందని ఇది 13 నెలలపాటు సాగిన చారిత్రాత్మక రైతుల ఉద్యమాన్ని ముగించడానికి గతంలో ఉపసంహరించుకున్న 3 వ్యవసాయ చట్టాలను పునర్జన్మ నిస్తోందన్నారు. ఈ ముసాయిదా అన్ని వ్యవసాయ కార్యకలాపాలను ప్రైవేటు కార్పొరేషన్లు, బహుళజాతి సంస్థలకు అప్పగించే విధానాన్ని విడుదల చేసిందన్నారు. పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేయబడి డిజిటల్‌గా అనుసంధానించబడే ఏపీఎంసీ మార్కెట్‌లను సమగ్రపరిచే ఏకీకృత జాతీయ మార్కెట్‌ను ఇది సిఫార్సు చేస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శీనప్ప, వెంకటేశులు, వీరాంజినేయులు, రవికుమార్, మురళి, సిద్ధప్ప రామాంజినేయులు నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల నిషేదం అమలుకు పంచాయతీ చర్యలు

-దుకాణాల్లో తనిఖీచేసి ప్లాస్టిక్ కవర్లు జప్తుచేసి జరిమానాలు

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


దుకాణంలో ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది, మేస్త్రీలు

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉరవకొండ పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల నిషేదం అమలు చేయడానికిగాను మేజర్ గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. సోమవారం పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు పట్టణంలోని వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి 50 మైక్రాన్ల కంటే తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లను గుర్తించి వాటిని జప్తుచేసి దుకాణం యజమానులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ వ్యాపారులు 50 మైక్రాన్ల కంటే తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లను విక్రయించినా, వినియోగించినా చట్టపర చర్యలు తప్పవన్నారు.

# చిన్నముష్టూరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


పశు ఆరోగ్య శిబిరంలో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న పశుసంవర్ధకశాఖ డీడీ డాక్టర్ జి.వెంకటేష్

మండల పరిధి లోని చిన్నముష్టూరు గ్రామంలో సోమవారం జరిగిన పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. పశు సంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ పాల్గొని పాడి రైతులకు ఆరోగ్య శిబిరం ఉద్దేశాలను వివరించి పిడుదుల నివారణకు పశువులపై బుటెక్స్‌ను స్వయంగా స్ప్రేచేసి అవగాహన కల్పించారు. పశువులకు, దూడలకు, సన్నజీవాలకు నట్టల మందు ఉచితంగా తాగించి క్రమం తప్పకుండా నట్టల నివారణ మందు జీవాలు, దూడలకు తాగించడంవల్ల చేకూరే ప్రయోజనాలను వివరించారు. గొర్రెలు, మేకలకు ఉచితంగా బొబ్బవ్యాధి నివారణ టీకాలు వేసి జీవాలలో వ్యాధి నిరోధక శక్తితోపాటు పెరుగుదల, పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జేడీ కార్యాలయం టెక్నికల్ ఏడీ ఉమామహేశ్వర, పశు వైద్యశాల ఏడీ డాక్టర్ పెద్దన్న, పశు వైద్యులు డాక్టర్ శ్రీవిద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లాల చెరువులో పశు ఆరోగ్య వైద్య శిబిరం.


పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం.

గోరంట్ల జనవరి 20 ప్రభాతవార్త

గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ కేంద్రంలో నేడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెంనాయుడు బిసి సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు శ్రీబి.కె.పార్థసారథి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య వైద్య శిబిరం గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పాలసముద్రం పంచాయతీ బెల్లాలచెరువు గ్రామంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో యశ్వంత్ శ్రీనివాసులు, భాను, మైను పశు వైద్య సిబ్బంది మరియు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి సాధికారిక సమితి స్టేట్ మెంబర్ బెల్లాల చెరువు చంద్ర మరియు మనోహర్,జయచంద్ర రెడ్డి,గంగాధర్, అంజినప్ప, వెంకట రమణ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, కాటే పల్లి అంజి, కిష్ట, పరమేష్ నాయక్,లెజెండ్ శీన గ్రామస్తులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జకనీమాత ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


పోస్టర్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంనవిడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 20 ప్రభాతవార్త

అరేకటికల ఆరాధ్యదైవం సునామ జకినీమాత 22వవార్షిరోత్సవ ఉత్సవాల పోస్టర్లను సోమవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విడుదల చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జకనీమాత ఆలయం గుత్తిలో వుండడం విశేషం. ఈ మేరకు ఫిబ్రవరి 6,7 తేదీల్లో ఉత్సవాలు జరగనున్నాయి. అదేవిధంగా గుత్తి పట్టణంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు, దర్మకర్త సురేష్‌రావు, సాయినాథ, సాయిబాబా, రుక్మానీరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం భద్రత తదితర అంశాలను సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్సీ జాబితా నుండి మాలలను తొలగించి జనరల్ కేటగిరిలో కలపండి

-వన్ మ్యాన్ కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు విన్నవించిన ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త


వన్ మ్యాన్ కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందిస్తున్న ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు

ఎస్సీ జాబితా నుండి మాలలను తొలగించి జనరల్ కేటగిరిలో కలపాలని కోరుతూ వన్ మెన్ కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ విన్నవించింది. జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం వన్ మెన్ కమీషన్‌ను కలిసిన కమిటీ రాయలసీమ జిల్లాల ఇంఛార్జ్ మీనుగ గోపాల్ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీనుగ గోపాల్ మాట్లాడుతూ గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఎన్నో కమీషన్లు వాటిలో లోగూర్ కమీషన్, జస్టిస్ రామచంద్ర కమీషన్ ఉష మెహర కమీషన్ అన్ని కమీషన్లు సమాజంలో దళిత వర్గాలైన మాల సామాజికవర్గానికి చెందిన వారు ఆర్థిక రాజకీయంగా, సామాజికంగా విద్య, ఆరోగ్యపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని చెప్పడ ం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మాలలను ఎస్సీ జాబితా నుంచి తొలగించి జనరల్ కేటగిరిలో కలపాలని కోరారు. రాష్ట్రంలోవున్న దళితులు, ఉప కులాలను జనాభా దామాషా ప్రకారం ఏబీసీడీలుగా రాష్ట్రస్థాయి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీటీ మాజీ ఉద్యోగుల సొసైటీ ఉపాధ్యక్షుడు సుంకన్న, డీజీహెచ్‌ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.సాకే రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సోమశేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు కూడేరు లక్ష్మన్నరాజు, రామాంజినేయులు, ముత్యాలు, లక్ష్మీనారాయణరాజు, కందిపల్లి రామాంజినేయులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో గోరంట్ల మండల వాసి మృతి

గోరంట్ల జనవరి 20 ప్రభాతవార్త


సంఘటనా స్థలంలో మృతుడు.

గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండాకు చెందిన లేట్ హరిలాల్ నాయక్ కుమారుడు రాజ్ కుమార్ నాయక్(28) శ్రీశైలంలో మృత్యువాత పడ్డాడు. సమీప బంధువుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు రాజ్ కుమార్ నాయక్ కు తండ్రి మరణించాడని తల్లి పుష్పావతి బాయ్ బొంబాయిలో స్థిరపడిందని, మృతుడు గతంలో శ్రీశైలంలో పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్నాడని అనంతరం బీటెక్ మదనపల్లిలో పూర్తి చేశాడని బెంగళూరులో ప్రస్తుతం ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. అయితే అతను మరణానికి సంబంధించిన పూర్తి వాస్తవ విషయాలు తెలియాల్సి ఉందన్నారు.

# అంకంపల్లి, కోనంపల్లి గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలు

బెలుగుప్ప, జనవరి 20 ప్రభాతవార్త


గొర్రెలకు వ్యాధి నిరోధక మందును అందిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల పరిధిలో అంకంపల్లి, కోనం పల్లి గ్రామాల్లో సోమవారం రోజు ఉచిత పశువైద్య శిభిరాలను పశువై ద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఆవుల కు, గేదెలకు, ఎద్దులకు వ్యాధి నిరోధక టీకాలను తాపారు. నట్టల నివారణకు సైతం మందులను అందించారని, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణను ఉచితంగా అందజేశారు. ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పశువులకుకానీ, గొర్రెలకు కానీ, మేకలకు కానీ అధిక శక్తిని ఇస్తుందని రైతుకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర చౌదరి, ఈశ్వర్, రమేష్, శ్రీనివాసులు, పశువైద్య సిబ్బంది విజయ్‌కుమార్, చంద్రనాయక్, మారుతి, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

